10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 15 సెప్టెంబర్ 2024 పేజీలు 8




జీవిత ఖైదు శిక్షపడిన ఏ-1 నిందితుడు కురువ స్వామి అలియాస్ రవి..

జీవిత ఖైదు శిక్షపడిన ఏ-2 నిందితురాలు నర్సమ్మ..

# కిల్లర్ జంటకు... జీవిత ఖైదు..

## గిరిజన మహిళపై "అత్యాచారం..హత్య..దోపిడీ" కేసులో రంగారెడ్డి జిల్లా కోర్టు శిక్ష ఖరారు..

- దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 జూలై 26న గిరిజన మహిళ మిస్సింగ్ కేసునమోదు..
- జూలై 28న నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన దుండిగల్ పోలీసులు..
- నిందితులకు 2024 సెప్టెంబర్ 13న జీవిత ఖైదు, రూ.300 జరిమానా విధించిన కోర్టు..
- నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టు డ్యూటి పోలీస్ అధికారులను అభినందించిన డీసీపీ కోటిరెడ్డి..
- కేసుని సూపర్‌వైజ్ చేసిన దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పి.సతీష్‌ను డీసీపీ కోటిరెడ్డి ప్రశంసించారు..
- కానిస్టేబుల్ అధికారులను డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్ శాలువాతో సత్కరించారు..



కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ అధికారులను సత్కరిస్తున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి..

-3లో



నిందితులపై శిక్షకు కారణమైన నాటి కేసు వివరాలు క్లుప్తంగా..! మల్లంపేట్‌కు చెందిన గిరిజన మహిళ కేతావత్ భామిని (హత్యకు గురైన మహిళ) అడ్డా కూలీ కాగా.. నిందితురాలు ఏ-2 నర్సమ్మకు, మృతురాలు భామిని పరిచయస్తురాలు కావడంతో..! 2021 జూలై 25న మల్లంపేట్ కూలీల అడ్డానుండి "అంకీరాల గుట్ట" నిర్జన ప్రదేశానికి తీసుకెళ్ళింది.. నిందితులు స్వామి, నర్సమ్మ తమ వికృత చేష్టలను బయటపెట్టి, నిందితురాలు నర్సమ్మ, గిరిజన మహిళను కిందపడేసి కాళ్ళుపట్టుకోగా..! నిందితుడు స్వామి బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడని అప్పట్లో పోలీసుల విచారణలో తేల్చారు.. అప్పటికి తన కోరిక తీరక పోవడంతో, తన వికృత చేష్టలతో, ఒక ఎండిన కట్టెతో మహిళ ప్రైవేటు బాగాలలో "సైకో లాగా" వ్యవహరిస్తూ గుచ్చి కసితీర్చుకున్నాడు.. తీవ్రంగా రక్తస్రావం జరగటంతో మహిళ అక్కడికక్కడే మృతిచెందింది.. వెంటనే క్రిమినల్ జంట తమ దోపిడిని మొదలు పెట్టారు.. మృతిచెందిన మహిళ ఒంటిపై ఉన్న వెండి నగలు, బంగారం మెడలోని మంగళసూత్రం దోచుకుని వెళ్ళిపోయారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 14:





సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్ రోడ్ నెంబర్ 3లో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉదయం గణపతి హెూమం కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం చేసిన ప్రత్యేక పూజలు ఇన్‌స్టాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక బస్తీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు..

జీడిమెట్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 14:

# సివిల్ సప్లై అప్పు రూ.54 వేల కోట్లు

## తప్పుడు విధానాలను కొనసాగిస్తున్నందు వల్లే ఈ అప్పు

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ రూ.54 వేల కోట్ల అప్పుల్లో ఉందని, ఐదేండ్లు పూర్తి అయ్యేలోపు అది లక్ష కోట్లకు చేరుకుం టుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. గత ప్రభుత్వ




-5లో

# కిల్లర్ జంటకు.. జీవిత ఖైదు..




2021 నాటి నిందితుల అరెస్ట్ రిమాండ్ ప్రెస్‌మీట్‌పై "పెన్ పవర్" దినపత్రిక వార్తా కథనం




- 2 పేజి తరువాయి

అత్యాచారం.. హత్యలు.. దోపిడీలే లక్ష్యంగా.. సహజీవనం కొనసాగిస్తూ, పలు నేరాలకు పాల్పడిన కిల్లర్ జంటకు రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది.. వికారాబాద్ జిల్లాకు చెందిన కురువ స్వామి అలియాస్ రవి(30)..అదే జిల్లా కోటిపల్లి మండలం ఓగులాపురం గ్రామనికి చెందిన మసనమొల్ల నర్సమ్మ అలియాస్ కురువ నర్సమ్మ (30)తో గత కొన్నేళ్ళుగా సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారం వైఎస్సార్ కాలనీలో ఓఇంట్లో సహజీవనం కొనసాగిస్తున్నారు.. నిందితులు కురువ స్వామి, నర్సమ్మ ఇసుక అడ్డాలో లేబర్‌గా పనిచేసేవారు.. సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో అడ్డాకూలీలలో ఉన్న మహిళలనే లక్ష్యంగా ఎంచుకుని, నేరాలకు పాల్పడే కిల్లర్ జంటగా అవతారమెత్తారు.. దీంతో 2021 జూలై 25న కేతావత్ భామిని ఇంటికి రాకపోవడంతో, తన తల్లి కనిపించడం లేదని 2021 జూలై 26న దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో భామిని కుమారుడు కేతావత్ సోమనాథ్ ఫిర్యాదు చేశాడు.. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు..



2021 జూలైలో భామిని మృతదేహం వద్ద పోలీసులు.. ఫైల్ ఫోటో..



2021 జూలై నెలలో అంకిరాల గుట్టలో మృతదేహం వద్దకు పోలీసులు.. ఫైల్..

## 2021 జూలై 28న బైకుపై వెళ్తూ పోలీసులకు పట్టుబడిన నిందితులు..

ఈ క్రమంలో 2021 జూలై 28వ తేదీన దుండిగల్ పోలీసులు గాగిల్లపూర్ ప్రాంతంలో సోదాలు నిర్వహిస్తుండగా..! ద్విచక్రవాహనం "టీఎస్. 34 ఈ 8696" వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్నారని ఐడి పార్టి పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.. నిందితులను విచారించగా, దిమ్మతిరిగే నిజాలు నిందితులు చెప్పడంతో మాదారం గుట్టల్లో మహిళను హత్య చేసినట్టు ఒప్పుకున్నారు..మరికొన్ని నేరాలు కూడా చేసినట్టు నిందితులు పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు.. సైబరాబాద్‌కు చెందిన శంకర్‌పల్లిలో ఒక కేసు (1) నమోదైంది.. జిన్నారం పోలీస్ స్టేషన్‌లో ఒకటి(1), అమీన్‌పురిలో (1)కేసులు ఉన్నాయని 2021 జూలై 28న పత్రికా సమావేశంలో పోలీసులు తెలిపారు..పైన పేర్కొనబడిన కేసుల్లో మూడుచోట్ల హత్యలు మాత్రం చేయలేదని..! ఇదే ప్రకారం అడ్డా కూలీలను తీసుకెళ్లి అత్యాచారం చేసి, ఆపై ఒంటిపై నగలు దోపిడీతో వదిలేశారని.. ఈహత్య మాత్రం భామిని తీవ్రంగా ప్రతిఘటించడంతో మహిళను హత్యచేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని నాటి ప్రెస్‌మీట్‌లో పోలీసులు తెలిపారు.. నేరస్తులను పూర్తివిచారణ చేయడానికి కుదరలేదని నిబంధనల ప్రకారం 24గంటలలో కోర్టులో హాజరుపర్చడంకోసం నిందితులను జూలై 28న రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు.. తదుపరి విచారణలో మరికొన్ని నేరాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు గుర్తించి రిమాండ్‌కు తరలించారు..

## కిల్లర్ జంటకు జీవిత ఖైదు..

2021 జూలై 25న జరిగిన గిరిజన మహిళ కేతావత్ భామిని హత్య కేసులో..! నిందితుడు కురువ స్వామిని రిమాండ్ అనంతరం పోలీస్ కస్టడీకి తీసుకుని సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు.. దీంతో దుండిగల్ పోలీసులు పలు సెక్షన్లు 364, 366, 376 (2)(ఎ),302, 379 ఐపిసి, సెక్షన్ 3(2)(ఎ) ఆఫ్ ఎస్‌సి/ఎస్‌టి ప్రివెన్షన్ ఆఫ్ అట్రా సిటీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జుడిషియల్ కస్టడీకి తరలించారు.. ట్రయల్స్ కొనసాగుతూ ఉండగా 13-09-2024 నాడు రంగారెడ్డి జిల్లా ఎల్‌బినగర్ "ఎంఎస్‌జే-సియుఎం-I" ఎల్‌బినగర్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె.పట్టాభి రామారావు నిందితులకు కఠినమైన జీవిత ఖైదు, మరియు రూ.300 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.. ఈ తీర్పు అనంతరం మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్.కోటిరెడ్డి ఐపీఎస్ ఏసీపీ మేడ్చల్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దుండిగల్ సతీష్, విచారణ అధికారి పేట్ బషీరాబాద్ ఏసీపీ వి.వి.ఎస్ రామలింగరాజు, పి.రమణారెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దుండిగల్ (2021), వి.శ్రీనివాస్ ఎస్సై దుండిగల్, కోర్టు డ్యూటీ నిర్వర్తించే కానిస్టేబుల్ అధికారులు బి.బాల్ రెడ్డి, జె.చిరంజీవి లను, బ్రీఫింగ్ అధికారి ఎస్సై కె.రాజేష్‌ను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్ ప్రశంసించారు.. కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లను డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించారు.. కార్యక్రమంలో మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, మేడ్చల్ ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసీపీ కె.రాములు పాల్గొన్నారు..

# బస్సు చక్రాల కింద నలిగిపోయిన యువతి.. కొత్తగూడ చౌరస్తాలో ఘటన

ఆర్టీసీ బస్సు ఢీకొని యువతి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగూడ చౌరస్తాలో చోటుచేసుకుంది. యువతి రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో, యువతి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.

యువతిని బస్సు ఢీకొన్న సీసీటీవీ ఫుటేజ్ బయటకొచ్చింది. అందులో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపారని స్పష్టంగా తెలుస్తోంది. నాలుగు రోడ్ల కూడలి కావడంతో ప్రయాణికులు ఒక్కొక్కరిగా రోడ్డు దాటుతున్నారు. అందరిలానే యువతి రోడ్డు దాటుతోంది. వెనుక బస్సు వస్తున్న విషయాన్ని యువతి అతి సమీపంగా వచ్చేవరకూ గుర్తించలేదు. చివరకు చేయి పైకెత్తి డ్రైవర్‌ను అప్రమత్తం చేసే టప్పటికే.. బస్సు మీదుగా దూసుకెళ్ళిపోయింది. యువతి బస్సు చక్రాల కింద ప్రాణాలు విడిచింది. యువతి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా గురు పూజోత్సవం..

## కుత్బుల్లాపూర్ మండల గుర్తింపు పొందిన స్కూల్‌ల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 14:** కుత్బు ల్లాపూర్ గాజులరామారం డివిజన్ పరిధిలోని న్యూ సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో గురు పూజోత్సవం వేడుకలు.. కుత్బుల్లాపూర్ మండల రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు.. గత 40 సంవత్సరాల నుండి బడ్జెట్ పాఠశాలలను నడుపుతున్న సీనియర్ కరెస్పాండెంట్స్ మరియు ఉపాధ్యాయులను అసోసియేషన్ ఘనంగా సన్మానించింది.. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హరిశ్చంద్ర, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, స్థానిక కార్పోరేటర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని, సమాజంలో వారికి ఉండే గౌరవ మర్యాదల గురించి వివరించారు..నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు అని కొనియాడారు.. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందని వారు పేర్కొన్నారు.. 40 ఏళ్ళుగా ఇదే వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్పించిన ఘనత ఈ ఉపాధ్యాయులదేనని కొనియాడారు.. కుత్బుల్లాపూర్ మండల రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల మహేష్ కుమార్ మాట్లాడుతూ భారత దేశం నిర్మాణానికి ఉపాధ్యాయులే కూలీలు అంటూ ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ చైర్మన్ పి.శివయ్య, అధ్యక్షులు మహేష్ కుమార్, ప్రధాన



కార్యదర్శి రవికుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి,వైస్ చైర్మన్ మండవ శ్రీనివాస్ గౌడ్, నర్సిరెడ్డి సిహెచ్ మల్లేష్,రామేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్‌తో పాటు, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు..
ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరింప చేశాయి..






